పథకాల అమలుపై కలెక్టర్ ఆరా

మాట్లాడుతున్న కలెక్టర్ జితేష్ వీ పాటిల్

చండ్రుగొండ, జూలై 18: రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలును క్షేత్ర స్థాయిలో తెలుసుకునేందుకు కలెక్టర్ జితేష్ వీ పాటిల్ గురువారం చండ్రుగొండ మండలంలో విస్తృతంగా పర్యటించారు. గృహజ్యోతి పథకం దరఖాస్తుల్లోని తప్పులను సరిచేసేందుకు ఉపయోగిస్తున్న ఎడిటింగ్ ఆప్షన్‌ను మండల పరిషత్ కార్యాలయంలో పరిశీలించారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కనకం తనూజతో అన్నారు. మహాలక్ష్మి పథకం కింద గ్యాస్ సబ్సిడీ నగదు అందరికీ కాకుండా కొందరికి మాత్రమే అందుతున్నదని గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో అశోక్, తహసీల్దార్ సత్యవతి, ఏపీవోలు సంతోష్, రాంచంద్రరావు, ఎంఈవో సత్యనారాయణ, పీఆర్ డీఈ సత్యనారాయణ, జడ్పీటీసీ సభ్యుడు కొణకండ్ల వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీ సంబురాల్లో ఎమ్మెల్యేలు

కొత్తగూడెం టౌన్: సన్మానం అందుకుంటున్న ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

టేకులపల్లి/దమ్మపేట/కొత్తగూడెం టౌన్, జూలై 18: రుణమాఫీ సంబురాల్లో ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. టేకులపల్లి మండలంలోని ముత్యాలంపాడు క్రాస్ రోడ్డు రైతు వేదికలో జరిగిన వేడుకలో ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య.. సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. దమ్మపేట మండలం గండుగులపల్లి రైతు వేదికలో అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, సుజాతనగర్ మండంలోని రైతు వేదికలో కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పాల్గొన్నారు. కూనంనేనిని రైతులు సన్మానించారు.

మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యం

పాల్వంచ, జూలై 18: నియోజకవర్గంలోని ప్రతీ పల్లెలో, బస్తీలో మౌలిక సదుపాయాలు కల్పించాలన్నదే తన లక్ష్యమని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. పాల్వంచలోని చంద్ర రాజేశ్వరరావు భవన్‌లో గురువారం సమావేశంలో ఆయన మాట్లాడారు. సీపీఐలో చేరిన వంద కుటుంబాల వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. పార్టీ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, నాయకులు ముత్యాల విశ్వనాథం, అడుసుమల్లి సాయిబాబు, వీసంశెట్టి పూర్ణచందర్‌రావు, బండి నాగేశ్వరరావు, సుధాకర్, చెన్నయ్య, అన్నారపు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

చెక్కులు పంపిణీ చేసిన కూనంనేని

కొత్తగూడెం అర్బన్, జూలై 18: కల్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులైన 160 మందికి చెక్కులను ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు గురువారం పంపిణీ చేశారు. కొత్తగూడెంలో జరిగిన ఈ కార్యక్రమంలో చుంచుపల్లి, కొత్తగూడెం తహసీల్దారులు కృష్ణ, దొడ్డా పుల్లయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి పాల్గొన్నారు.

'వనమా కుటుంబం.. ఎప్పటికీ రాజకీయాల్లోనే'

కొత్తగూడెం అర్బన్, జూలై 18: రాజకీయాల నుంచి తమ కుటుంబం ఎన్నటికీ దూరం కాదని మాజీ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు కుమారుడు రాఘవేందర్ రావు అన్నారు. బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో గురువారం ముఖ్య నాయకులు, వనమా అభిమానులతో సమావేశమయ్యారు. అధికారం లేదని ఎవరూ అధైర్యపడవద్దని అన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, ప్రజాప్రతినిధులు–నాయకులు బదావత్ శాంతి, భూక్యా సోనా, బత్తుల వీరయ్య, కొట్టి వెంకటేశ్వర్లు, దామోదర్ యాదవ్, కౌన్సిలర్లు రుక్మాంగదర్ బండారి, అంబుల వేణు, విజయ్, వేముల ప్రసాద్, దూడల బుచ్చయ్య, కొల్లు పద్మ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలి

భద్రాచలం, జూలై 18: తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వీవోలు, ఆశ కార్యకర్తలు స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఎదుట గురువారం ఆందోళన చేపట్టారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వెంకట్రావు క్యాంప్ కార్యాలయానికి వచ్చి వారి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం వారు ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వీరి సమస్యలపై ఈ నెల 24న జరిగే అసెంబ్లీ సమావేశాల్లో సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు ఎంబీ నర్సారెడ్డి, వీవోఏల జిల్లా ట్రజరర్ చంద్రలీల, భద్రాచలం అధ్యక్షురాలు వెంకటలక్ష్మి, అనురాధ, మీనా, ఆశ కార్యకర్తలు అలివేలు, వెంకట నరసమ్మ, సీఐటీయూ నాయకులు లక్ష్మణ్ పాల్గొన్నారు.

రైతుల ఖాతాల్లోకి రుణమాఫీ డబ్బులు

ఇల్లెందు రూరల్, జూలై 18: రైతుల బ్యాంక్ ఖాతాల్లోకి రుణమాఫీ డబ్బులు పడుతున్నాయని కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అన్నారు. మండలంలోని సుదిమళ్ళ రైతు వేదికలో ఎమ్మెల్యే కోరం కనకయ్యతో కలిసి రుణమాఫీ వేడుకో పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ.. మొత్తం మూడు విడతలుగా రుణమాఫీ ఉంటుందన్నారు. ఇల్లెందు వ్యాప్తంగా 1,390 మందికి రుణం మాఫీ అయిందన్నారు. రేషన్ కార్డుతో సంబంధం లేకుండా ఖాతాలో డబ్బు జమ అవుతుందన్నారు. జిల్లా అధికారులు బాబురావు, సూర్యనారాయణరావు, ఏడీఏ వాసవీరాణి, ఏవో సతీష్, ఎంపీపీ చీమల నాగరత్నమ్మ, వైస్ ఎంపీపీ మండల రాము, పీఏసీఎస్ చైర్మన్ మెట్ల కృష్ణ పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

OLD AGE HOME
★ఒంటేగా హోంకేర్: వంట, ఇంటిపని, వృద్ధులకు, పేషెంట్లను, చిన్నపిల్లలను 24 గం॥ చూసుకొనుటకు మీ ఇంటివద్దకే Sr. కేర్‌టేకర్స్‌ని పంపబడును, హైదరాబాద్. 8977639664, 8977639665.
NT-325763-All

INDUSIND BANK LTD.
COMMERCIAL VEHICLE FOR SALE
1). TS04UA6858 TATA LPT3118 BS3- 2015
Cell:9959445835
H.No. 6-8-100, 2nd Floor, KNR Mansion, Ganesh Basthi, Kothagudem, Bhadradri Kothagudem Dist.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

అన్నపురెడ్డిపల్లి: రోడ్డుపై ప్రవహిస్తున్న కట్టుగూడెం వాగు, ఉధృతిని పరిశీలిస్తున్న డీఎస్పీ రహమాన్, అశ్వారావుపేట రూరల్: కట్టమైసమ్మ గుడి రహదారిపై వదరనీరు, కారు నుంచి ప్రాణాలతో బయటపడ్డ బాధితులు

అశ్వారావుపేట రూరల్: గౌడ బజార్‌లో రాకపోకలకు అంతరాయం, అశ్వారావుపేట టౌన్: వరద నీరు చేరిన దొంతికుంట కాలనీలోని ప్రాథమిక పాఠశాల, పట్టణంలో కురుస్తున్న వర్షం, పాట్టి శ్రీరాములు రోడ్డు వద్ద..

ములకలపల్లి: నీట మునిగిన పాగళ్లపల్లి పంచాయతీ

'వర్షా'రావుపేట

అశ్వారావుపేట నియోజకవర్గవ్యాప్తంగా భారీ వర్షాలు

పొలాలు, రోడ్లు, లోతట్టు ప్రాంతాలు జలమయం

బీభత్సపు వర్షం.. అశ్వారావుపేటను నీటితో ముంచెత్తింది. జనాన్ని భయపెట్టించింది, వణికించింది. నియోజకవర్గవ్యాప్తంగా గురువారం కుండపోతగా కురిసిన వర్షంతో చెరువులు– కాలువలు పొంగిపొర్లాయి, రోడ్లు మునిగాయి, చెట్లు విరిగాయి, లోతట్టు ప్రాంతాల్లోని ఇళ్లు –భవనాల్లోకి నీళ్లు చేరాయి. ప్రళయంలా విరుచుకుపడిన వర్షంతో జనం వణికిపోయారు. అశ్వారావుపేట మండలం లో అత్యధికంగా 109.3 మిల్లీమీటర్ల వర్షపాతం నమెదైంది. పెదవాగు ప్రాజెక్టు మూడు గేట్లు ఎత్తి 22,330 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు.

- నమస్తే నెట్‌వర్క్

దమ్మపేట: వరద నీటితో నిండిన పాల్వంచ ప్రధాన రహదారి

చండ్రుగొండ: తిప్పనపల్లి పీఎస్ ముస్లిం కాలనీ పాఠశాల, జడ్పీఎస్ఎస్ పాఠశాలలో, అశ్వారావుపేట టౌన్: నిలిచిన వాహనాలు, జేసీబీ సాయంతో పడిపోయిన చెట్లను తీస్తున్న సిబ్బంది, ప్రమాదస్థాయికి చేరిన వెంకమ్మ చెరువు వరద

ఎదురు కాల్పుల్లో మహిళా మావోయిస్టు మృతి

కొత్తగూడెం క్రైం, జూలై 18 : ఎదురు కాల్పుల్లో ఓ మహిళా మవోయిస్టు మృతి చెందిన ఘటన ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం గంగలూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం చోటు చేసుకుంది. దంతేవాడ పోలీస్ స్టేషన్, గంగలూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని అటవీ ప్రాంతాల్లో దర్బా డివిజన్ కమిటీ కార్యదర్శి జగదీశ్, పశ్చిమ బస్తర్ డివిజన్ డీవీసీఎం కార్యదర్శి దినేష్, 2వ కంపెనీ కమాండర్ బెల్లా ఉన్నట్లు పోలీస్ అధికారులకు విశ్వసనీయ సమాచారం అందింది. దీంతో ఆయా స్టేషన్ల పరిధిలో గల కిరణ్‌టూల్–ఆర్నపూర్, జగర్‌గూండా, బాసగూడ క్షేత్ర అంతర్గత గ్రామాలైన దోడి తుమన్నార్, పీడియా, తామోదీ సమీప అటవీ ప్రాంతాల్లో బస్తర్ ఫైటర్స్, డీఆర్‌జీ, ఎస్‌టీఎఫ్, సీఆర్‌పీఎఫ్ 111వ బెటాలియన్, 230 బెటాలియన్, 231వ బెటాలియన్, 195వ బెటాలియన్ల సంయుక్త ఆధ్వర్యంలో సెర్చింగ్ ఆపరేషన్స్ నిర్వహించారు. ఈ క్రమంలో కిరణ్‌టూల్ ఠాణా పరిధిలోని పురంగెల్ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు తారసపడి జవాన్లపైకి కాల్పులు జరిపారు. వెంటనే అప్రమత్తమైన జవాన్లు ఎదురు కాల్పులకు దిగడంతో ఒక మహిళా మావోయిస్టు మృతిచెందింది. అనంతరం మృతదేహంతోపాటు వారికి సంబంధించిన ఆయుధ, వస్తు సామగ్రిని జవాన్లు స్వాధీనం చేసుకున్నారు.

ఎమ్మెల్యే కార్యాలయానికి వినతిపత్రం అంటించారు..!

దమ్మపేట, జూలై 18: ఎన్నికలకు ముందు తమకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అమలు చేయాలని కోరుతూ ఆశా వర్కర్లు గురువారం సీఐటీయూ ఆధ్వర్యంలో మండలంలోని గండుగులపల్లి గ్రామంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ క్యాంప్ కార్యాలయానికి వెళ్లారు. అక్కడ ఎమ్మెల్యే లేరు. పీఏ, నాయకులు.. ఎవ్వరూ లేరు. దీంతో ఎమ్మెల్యేకు ఇచ్చేందుకు సిద్ధం చేసిన వినతి పత్రాన్ని క్యాంపు కార్యాలయ గోడకు అతికించారు. పిట్టల అర్జున్, సునీత, శారద, శ్రీలత పాల్గొన్నారు.

కారుణ్య నియామక పత్రాలు అందజేత

కొత్తగూడెం సింగరేణి, జూలై 18: సింగరేణిలో కారుణ్య ఉద్యోగ నియామక పత్రాలను ఏజీఎం (పర్సనల్) శ్రీనివాసరావు గురువారం ప్రధాన కార్యాలయంలో అందజేశారు. కార్మిక నాయకులు రమణమూర్తి, పీతాంబరం, డీవైపీఎం సుశీల్ కుమార్, సీనియర్ పీవో శ్రీనివాసరావు, సీనియర్ అసిస్టెంట్లు శ్యాంకిరణ్, స్వప్ననీల్, సింధుశ్రీ పాల్గొన్నారు.

నంబర్లు లేని వాహనాలు సీజ్

ఇల్లెందు రూరల్, జూలై 18: నంబర్ ప్లేట్ సరిగ్గా లేని వాహనాలను సీజ్ చేస్తామని డీఎస్పీ చంద్రబాను హెచ్చరించారు. మండలంలోని ఆజాద్‌నగర్ కాలనీలో గురువారం తెల్లవారుజామున నంబర్ ప్లేట్ సరిగ్గా లేని, తగిన ధ్రువపత్రాలు లేని 50 వాహనాలను సీజ్ చేసినట్లు చెప్పారు.

భవితను 'మత్తు'కు బలిచేయొద్దు

కొత్తగూడెం క్రైం, జూలై 18: మాదక ద్రవ్యాలకు విద్యార్థులు బానిస కావద్దని, తమ భవితను 'మత్తు'కు బలిచేయొద్దని డీఎస్పీ షేక్ అబ్దుల్ రెహమాన్ కోరారు. కొత్తగూడెంలోని ప్రియదర్శిని కళాశాలలో గురువారం విద్యార్థుల సమావేవంలో మాట్లాడుతూ.. మాదకద్రవ్యాల మత్తుకు బానిసలుగా మారడమంటే.. జీవితాలను సర్వనాశనం చేసుకోవడమేనని హెచ్చరించారు. వన్ టౌన్ ఇన్‌స్పెక్టర్ ముప్పారపు కరుణాకర్, ఎస్సై విజయ పాల్గొన్నారు. రామచంద్ర హైస్కూల్ విద్యార్థులతో కలిసి డ్రగ్స్ వ్యతిరేక ర్యాలీ నిర్వహించారు. టౌన్ ఇన్‌స్పెక్టర్ కాగితోజు శివప్రసాద్ నిర్వహించారు.

అన్నపురెడ్డిపల్లిలో..

అన్నపురెడ్డిపల్లి, జూలై 18: మాదక ద్రవ్యాల దుష్ఫలితాలపై స్థానిక మహాత్మ జ్యోతి బాపూలే గురుకులంలో విద్యార్థులకు కొత్తగూడెం డీఎస్పీ రెహమాన్ గురువారం అవగాహన కల్పించారు. పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జూలూరుపాడులో..

జూలూరుపాడు, జూలై 18: మాదక ద్రవ్యాలతో జరిగే నష్టాపలై స్థానిక సాధన జూనియర్ కాలేజీ, సెయింట్ ఆంటోనీస్ పాఠశాల విద్యార్థులకు ఎస్సై బానోత్ రాణా ప్రతాప్ గురువారం అవగాహన కల్పించారు, పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వారికి రుణమాఫీ ఎందుకు చేయరు?

కలెక్టరేట్ ఎదుట అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ధర్నా

కొత్తగూడెం అర్బన్, జూలై 18 : పోడు రైతులకు హక్కు పత్రాలు, రైతుబంధు, రుణమాఫీ ఇవ్వాలని, వలస ఆదివాసీలకు ఎస్టీ సర్టిఫికెట్లు ఇవ్వాలని అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి.వెంకట్, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసాని ఐలయ్య డిమాండ్ చేశారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, తెలంగాణ రైతు సంఘం, తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘాల ఆధ్వర్యంలో పోడు భూముల సాగుదారుల సమస్యల పరిష్కారం కోరుతూ కొత్తగూడెంలో గురువారం భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్‌ను ముట్టడించారు. ఈ సందర్భంగా మచ్చా వెంకటేశ్వర్లు, యలమంచిలి వంశీ, నాగేశ్వరరావుల అధ్యక్షతన జరిగిన సభలో వారు మాట్లాడారు. సీఎం రైతులను పండుగ చేసుకోవాలని చెప్పారు.. మరి పోడు సాగుదారులకు పండుగ లేదా? వారేం పాపం చేశారని ప్రశ్నించారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. జిల్లావ్యాప్తంగా 83,341 మంది 2,97,410 ఎకరాల్లో సాగు చేస్తున్న భూములకు హక్కు పత్రాల కోసం దరఖాస్తు చేస్తే 21,578 పెండింగ్‌లో పెట్టారని వారు ఆరోపించారు. కార్యక్రమంలో రేపాకుల శ్రీనివాస్, అన్నవరపు సత్యనారాయణ, దొడ్డ రవికుమార్, లిక్కి బాలరాజు, భూక్యా రమేశ్, నిమ్మల వెంకన్న, ముదిగొండ రాంబాబు, గడ్డం స్వామి, కొండబోయిన వెంకటేశ్వర్లు, వాంకుడోత్ కోబల్, ఆలేటి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

మందుపాతర పేలి ఇద్దరు జవాన్లు దుర్మరణం

మరో నలుగురికి తీవ్ర గాయాలు

కొత్తగూడెం క్రైం, జూలై 18 : భద్రతా దళాలే లక్ష్యంగా మావోయిస్టులు అమర్చిన మందుపాతర పేలి ఇద్దరు జవాన్లు మృతిచెందగా.. మరో నలుగురికి గాయాలయ్యాయి. ఈ ఘటన ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లాలో చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. బీజాపూర్ జిల్లాలో సీఆర్‌పీఎఫ్, కోబ్రా, సీఏఎఫ్, డీఆర్‌జీ, ఎస్‌టీఎఫ్ భద్రతా దళాల సంయుక్త ఆధ్వర్యంలో సెర్చింగ్ ఆపరేషన్స్ నిర్వహించి బుధవారం సాయంత్రం తిరుగు పయనమయ్యారు. ఈ క్రమంలో తారెమ్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని మామిడిమర్క అడవుల్లో మావోయిస్టులు అమర్చిన మందుపాతరపై భదతా దళాలు కాలు వేయడంతో అది భారీ విస్ఫోటనం చెందింది. దీంతో ఇద్దరు ఎస్టీఎఫ్ జవాన్లు మృతి చెందగా, మరో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను మెరుగైన చికిత్స నిమిత్తం హెలికాప్టర్ ద్వారా రాయ్‌పూర్‌కు తరలించారు. మృతి చెందిన జవాన్లలో ఒకరు ఎస్టీఎఫ్ హెడ్ కానిస్టేబుల్ భరత్‌లాల్ సాహూ కాగా, మరో కానిస్టేబుల్ సతేర్ సింగ్ ఉన్నారు. గాయపడిన వారిలో జవాన్లు పురుషోత్తం నాగ్, కోమల్ యాదవ్, సియారామ్ సోరి, సంజయ్‌కుమార్ ఉన్నారు. ఈ ఘటనపై తారెమ్ పోలీసులు ఆరా తీస్తున్నారు.

స్పాంజ్ ఐరన్ పునరుద్ధరణకు వినతి

పాల్వంచ, జూలై 18: పట్టణంలోని స్పాంజ్ ఐరన్ ఎన్ఎండీసీ యూనిట్ కర్మాగారాన్ని పునరుద్ధరించాలని కోరుతూ రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరికి, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డికి పాల్వంచ సిల్ యూనిట్ ప్రధాన కార్యదర్శి బాలు గురువారం ఖమ్మంలో వినతి పత్రం ఇచ్చారు. నాయకులు షేక్ అబ్దుల్ జలీల్, వాంకుడోత్ రవి నాయక్, శనగ రాంచందర్‌రావు పాల్గొన్నారు.

వైద్యశాఖలో పారదర్శకంగా బదిలీలు

కొత్తగూడెం టౌన్, జూలై 18: వైద్యశాఖలో బదిలీల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు సంబంధిత ఉద్యోగ సంఘాల నాయకులతో డీఎంహెచ్‌వో డాక్టర్ భాస్కర్ నాయక్ గురువారం సమన్వయ సమావేశం నిర్వహించారు. బదిలీల ప్రక్రియ సజావుగా సాగేందుకు అన్ని ఉద్యోగ సంఘాలు సహకరించాలన్నారు. ఏవో మోహన్, పాయం శ్రీనివాసరావు, రాంప్రసాద్ పాల్గొన్నారు.

కిన్నెరసానికి భారీగా వదర నీరు

5 గేట్ల ద్వారా 25 వేల క్యూసెక్కుల నీరు విడుదల

కిన్నెరసాని ప్రాజెక్టులో ఐదు గేట్ల ద్వారా విడుదలవుతున్న నీరు

పాల్వంచ రూరల్, జూలై 18: ఎగువన ఎడతెరిపి లేకుండా మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో వాగులు, వంకలు పొంగిపొర్లడంతో వరద నీరంతా కిన్నెరసాని ప్రాజెక్టులోకి వచ్చి చేరుతోంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 407 అడుగులు కాగా.. గురువారం ఉదయం నీటిమట్టం 402.2 అడుగులకు చేరింది. ఇన్‌ఫ్లో 1000 క్యూసెక్కులు ఉంది. మధ్యాహ్నం నుంచి ఇన్‌ఫ్లో 5500 క్యూసెక్కులు వస్తోంది. సాయంత్రానికి నీటిమట్టం 403.1 అడుగులకు చేరింది. రానున్న రెండు రోజుల్లో కిన్నెరసాని ఎగువ ప్రాంతాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయన్న ముందస్తు సమాచారంతో ప్రాజెక్టు అధికారులు గురువారం రాత్రి 5 గేట్లు ఎత్తి 25 వేల క్యూసెక్కుల నీటిని దిగువకు వదిలారు. పాల్వంచ, బూర్గంపాడు మండలాల్లోని కిన్నెరసాని పరీవాహక ప్రాంతాల ప్రజలకు నీరు వదులుతున్నట్లు అధికారులు ముందస్తు హెచ్చరికలు జారీ చేశారు.

తాలిపేరు ప్రాజెక్టు నుంచి నీరు విడుదల

చర్ల, జూలై 18: ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని చెరువులు కుంటలు వాగులు పొంగి పొర్లుతున్నాయి. పలుచోట్ల రోడ్లపై నుంచి ప్రవహిస్తున్నాయి. తాలిపేరు ప్రాజెక్టుకు ఎగువనున్న ఛత్తీస్‌గఢ్ అడవుల్లో కురుస్తున్న వర్షాలకు వరదనీరు వచ్చిచేరుతుంది. వాగులవద్ద, అలుగులవద్ద ప్రజలు చేపలు పడున్నారు.

స్వల్పంగా తగ్గుతున్న గోదావరి

భద్రాచలం, జూలై 18: భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం క్రమ క్రమంగా తగ్గుతోంది. బుధవారం రాత్రి 18.9అడుగులు ఉన్న గోదావరి 2 గంటలకు 20.1అడుగులకు చేరింది. గురువారం ఉదయం నుంచి క్రమక్రమంగా తగ్గుతూ మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు 18.2అడుగులతో నిలకడగానే ఉంది. శుక్రవారం ఉదయం కల్లా మరో నాలుగు అడుగుల మేర పెరుగుతుందని కేంద్ర జలవనరుల సంఘం అధికారులు తెలిపారు.

డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన ర్యాలీ

భద్రాచలం, జూలై 18: మత్తు పదార్థాలపై పోలీసులు పట్టణంలో గురువారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు ఆటో డ్రైవర్లతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ అంకిత్‌కుమార్ మాట్లాడుతూ యువత గంజాయి, డ్రగ్స్ బారిన పడి తమ భవిష్యత్‌ను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. తల్లిదండ్రుల తమ పిల్లలు చెడు వ్యవసానాల బారిన పడకుండా వారిని గమనిస్తు ఉండాలన్నారు. ర్యాలీలో ఏఎస్పీ అంకిత్‌కుమార్, పట్టణ సీఐ సంజీవరావు, ఎస్సైలు మధుప్రసాద్, విజయలక్ష్మి, పోలీసు సిబ్బంది, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

గ్రూప్-1కు ఉచిత శిక్షణ

కొత్తగూడెం టౌన్, జూలై 18: గ్రూప్–1 పరీక్షార్థులైన మైనార్టీలకు ఉచిత శిక్షణకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి సంజీవరావు ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ లోగల తెలంగాణ మైనార్టీ స్టడీ సర్కిల్‌లో 563 సీట్లు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ నెల 19వ తేదీ లోగా ధరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. తరగతులు ఈ నెల 22న ప్రారంభమవుతాయని తెలిపారు.

పిడుగుపాటుతో అన్నదమ్ములు మృతి

మరో ఇద్దరికి గాయాలు

నివాళి అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే మెచ్చా

దమ్మపేట, జూలై 18 : పిడుగుపాటుకు ఇద్దరు అన్నదమ్ములు మృతిచెందగా.. మరో ఇద్దరికి గాయాలయ్యాయి. ఈ ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం జమేదారుబంజర శివారులో గురువారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. జమేదారుబంజర గ్రామానికి చెందిన బొర్రా మల్లేశ్‌తోపాటు తన ఇద్దరు కుమారులు చందు(16), సిద్దు(11)లు గ్రామ శివారులోని ముత్తడి పోస్తున్న కుంట వద్ద చేపలు పట్టడానికి వెళ్లారు. మల్లేశ్‌తోపాటు మరికొందరు చేపలు పడుతుండగా.. పొలం గట్టుమీది నుంచి చందు, సిద్దు చూస్తున్నారు. ఈ సమయంలోనే వర్షంతోపాటు ఉరుములతో పిడుగుపడడంతో షాక్‌తో ఘటనా స్థలంలోనే చందు, సిద్దు ఇద్దరూ మృతిచెందారు. వీరికి సమీపంలో ఉన్న అదే గ్రామానికి చెందిన తిరుపతిరావు, దుర్గ గాయాలపాలయ్యారు. వీరిని చికిత్స నిమిత్తం అంబులెన్స్‌లో కొత్తగూడెం ఆస్పత్రికి తరలించారు. అన్నదమ్ములిద్దరూ ఒకేసారి మృతిచెందడంతో గ్రామంలో విషాయ ఛాయలు అలుముకున్నాయి.

జారే, మెచ్చా నివాళి

దమ్మపేట, జూలై 18: ఇద్దరు పిల్లల మృతదేహాలను ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు వేర్వేరుగా సందర్శించి నివాళులర్పించారు. వారి తల్లిదండ్రులను పరామర్శించారు.

తాళం పగులగొట్టి చోరీ

మణుగూరు టౌన్, జూలై 18: ఇంటికి వేసి ఉన్న తాళం పగులగొట్టి చోరీకి పాల్పడిన ఘటన మణుగూరులోని బాపనకుంటలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి.. గ్రామానికి చెందిన వేంపాటి పుష్పలత తన కోడలు డెలివరీ నిమిత్తం ఈ నెల 13న హైదరాబాద్ వెళ్లింది. తిరిగి 17వ తేదీన ఇంటికి వచ్చి చూడగా, ఇంటి తాళంతో పాటు బీరువా తాళాలు పగులగొట్టి ఉండడం గమనించింది. బీరువాలో ఉన్న తులం బంగారం, 30 తులాల వెండి సామగ్రి ఎత్తుకెళ్లినట్లు గుర్తించింది. బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మేడ ప్రసాద్ తెలిపారు.

చెక్‌బౌన్స్ కేసులో జైలు, జరిమానా

మణుగూరుటౌన్, జూలై 18: చెక్ బౌన్స్‌లో కేసులో వ్యక్తికి ఆరునెలల జైలు, నాలుగు లక్షల జరిమాన విధిస్తూ గురువారం మెజిస్ట్రేట్ కంభపు సూరిరెడ్డి తీర్పు ఇచ్చారు. కేసు వివరాలిలా ఉన్నాయి.. 2020లో మణుగూరుకు చెందిన కోట కాంతయ్య పీవీకాలనీకి చెందిన రిటైర్డ